మార్చి 2014

# దర్శనమ్

రూ. 20/-

ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక



## సనాతన ధర్మసారథి సద్గురు శివానందమూర్తి

'గురువందనమ్'

విశిష్ట సంచిక



# సద్గురు శివానందాష్టకమ్



శివాద్వైత సిద్ధాంత బుధ్యా చరంతం, మహోర్ష్షిక విజ్డాన మార్గే ప్రయాంతం ।
సదాశైవ పీఠే వసంతం మహాంతం, శివానందమీడే సదానంద సిద్ధ్యై ॥ 1

సదా రుద్రయాగ ప్రకార్యే ధురీణం, ముదా భద్రదృష్ట్యాహి సద్భక్తవర్యాన్ ।
కృపా పూర్ణసచ్చేత సాహ్లాదయంతం, శివానందమీడే సదానంద సిద్ధ్యై ॥ 2

అనేకాభి శేకార్చ కార్యే నిమగ్నం, అహోరాత్ర సద్యోగ పీఠే నివిష్టం ।
అసంఖ్యాక సచ్ఛిష్య చేతో విలీనం, శివానందమీడే సదానంద సిద్ధ్యై ॥ 3

మహాదివ్యరూపాం మహైశ్వర్యదాత్రీం, లసద్భిమ్మి మధ్యే మహానంద కందే ।
ముదాద్యాదిలక్ష్మ్యాః ప్రతిష్ఠాపకంతం, శివానందమీడే సదానంద సిద్ధ్యై ॥ 4

జ్వలద్భావలింగం లసత్ర్పాణ లింగం, సదాస్వేష్ట లింగం చ శైవాగమోక్తాం ।
త్రికాల ప్రపూజాంచ నిర్వర్తయంతం, శివానందమీడే సదానంద సిద్ధ్యై ॥ 5

సువిజ్ఞాన రూపాన్ లసచ్చైవ గ్రంథాన్, పురారేశ్చ గౌర్యాది తత్వ ప్రయుక్తాన్ ।
సదా స్వీయ విత్తేన ముద్రాపయంతం, శివానందమీడే సదానంద సిద్ధ్యై ॥ 6

మహర్షి ప్రబోధాం మహారామణీయాం, ఉపన్యాస మార్గేణ శిష్య ప్రశిష్యాన్ ।
కృతార్థాన్విధాకర్తుం ప్రయత్నీ కృతంతం, శివానందమీడే సదానంద సిద్ధ్యై ॥ 7

ముదా వత్సరాదౌ సదాగాంగ దేవ్యాః, పురస్కార రూపేణ జన్మోత్సవాఖ్యే ।
మహాకావ్య కర్త్రూన్విసన్మానయం తం, శివానందమీడే సదానంద సిద్ధ్యై ॥ 8

గురుస్తోత్ర మేతత్ మహత్వ ప్రయుక్తం, భుజంగ ప్రయా తేన వృత్తేన దివ్యం ।
నరాయే పఠంతి ప్రభాతేచ నిత్యం, శివానంద సిద్ధిం సదాప్రాప్ను వంతి ॥



- శివారాధ్య ముదిగొండ అమరనాథ శర్మ

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తా మాస పత్రిక

**మార్చి - 2014**

సంపుటి-10 విడిప్రతి: రూ.20/- సంచిక-6

పేజీలు 68

ఎస్ఆర్ఎస్ పబ్లికేషన్స్ ప్రచురణ



గౌరవ సంపాదకులు

**యాయవరం చంద్రశేఖరశర్మ**

**ఆర్.వి.వి. కృష్ణారావు**

ప్రధాన సంపాదకులు

**మరుమాముల రాజమౌళిశర్మ**

సంస్థాపకులు

**మరుమాముల వెంకటరమణశర్మ**

ప్రచురణకర్త, సంపాదకులు

**మరుమాముల రుక్మిణి**

సంపాదక మండలి

**మరుమాముల దత్తాత్రేయశర్మ**

**డా. పూర్ణప్రజ్ఞా భారతి**

**అష్టకాల రామ్మోహన్**

**ఆకెళ్ల విభీషణ శర్మ**

**బాచంపల్లి సంతోష్‌కుమార్‌శాస్త్రి**

**మరుమాముల రామచంద్రమూర్తి**

**ఆదరాసుపల్లి శశిధర్**

**ప్రసాదవర్మ కామఋషి**

సబ్ ఎడిటర్

**రామలక్ష్మీ సుబ్రహ్మణ్యం**

గ్రాఫిక్ డిజైనర్

**కంటె సంతోష్‌కుమార్**

ముఖచిత్రం

**సునీతావాసు**

లీగల్ అడ్వయిజర్

**గోపాలకృష్ణ కళానిధి**



ప్రచురణ కార్యాలయం

**దర్శనమ్**

ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక

ఇం.నెం. 29-105/4/1, శ్రీరామ సిద్ధాంతి భవనం
న్యూ విద్యానగర్, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్-56
ఫోన్, ఫ్యాక్స్: 040-27220401, 9441015469

e-mail: editordarshanam@gmail.com
d_darshanam@yahoo.co.in


మార్కెటింగ్: పి.ఆర్. మార్కెటింగ్, 040-27612041

దర్శనం దర్శనారామ దర్శనం సమదర్శనం
దర్శనం లోక వృత్తాంతాదర్శ దర్శి న్యపేక్షితమ్ ॥
దర్శనాం తర్ముఖ స్పర్శి సద్విమర్శావమర్శనం
దర్శన ప్రతిభాస్థానం జీయాత్ సర్వ నిదర్శనమ్ ॥

\- అష్టకాల నరసింహరామశర్మ

## ఈ సంచికలో ...


సనాతనధర్మ సారథి ... 7
\- డా. గుమ్మన్నగారి బాలశ్రీనివాసమూర్తి

బహుముఖీన వ్యక్తిత్వం ... 16
\- మరుమాముల దత్తాత్రేయశర్మ, ప్రసాదవర్మ కామఋషి

నిరాడంబర ప్రజ్ఞామూర్తి ... 18

ఆనందవన విహారి ... 30
\- వి.ఎస్.ఆర్. మూర్తి

ఉగాది ... 31
\- యం.అహల్యాదేవి

మహాపురాణాలు-ధర్మసూక్ష్మాలు ... 33
\- గౌరీభట్ల విఠ్ఠలశర్మ

గీతాసారం... మార్గదర్శకం ... 36
\- డా. కె. అరవిందరావు

సంస్కృత పాఠం ... 38
\- న.చ.తి. ఆచార్యులు

మోక్షప్రదం.. ఫాల్గుణం ... 40
\- చిల్లర సీతారామారావు

మహాభారత సారసంగ్రహము ... 42
\- పుల్లెల శ్రీరామచంద్రుడు

శాశ్వత రమణుడు ... 44
\- కుంటముక్కల లక్ష్మీనారాయణ

తిరుమల చరితామృతం ... 46
\- పివిఆర్‌కె ప్రసాద్

రామాయణం ... 49
\- వనం జ్వాలా నరసింహారావు

వ్యాసభాగవతం ... 52
\- వేమూరి వేంకటేశ్వరశర్మ

పంచతంత్ర కథామంజరి ... 56
\- అయాచితం నటేశ్వరశర్మ

సాయి గీతామృతం ... 59

# సద్గురువందనమ్...

సద్గురు కందుకూరి శివానందమూర్తి మహోదయులు కదిలివస్తుంటే వేయివెన్నెలల చల్లదనం వ్యాపిస్తుంది. గురుదేవుల కన్నుల్లో కరుణ రస సాగరాలు ఉన్నాయనిపిస్తుంది. గురువుగారి అనుగ్రహ భాషణలు మనసుల్లో ఆధ్యాత్మిక అనుభూతుల మల్లెల్ని పూయిస్తాయి. స్వార్థమే పరమార్థంగా కొనసాగే ఈ ప్రపంచపట చిత్రంలో పరహితమే పరమ సంకల్పంగా మార్చుకున్న ఆధునిక తథాగతుడు సద్గురు శివానందమూర్తి. ఆపద్బాంధవుడుగా, అనాథ రక్షకుడుగా లక్షల శిష్యస్వరాలు గురుదేవులను నిరంతరం స్మరిస్తాయి. వీరి దృష్టిలో గురువే దైవం, దైవమే గురువు.

జాతి గత వైభవ స్ఫూర్తి. మూర్తీభవించిన మూర్తి సద్గురు శివానందమూర్తి. ఆయన నిన్నటి సాంస్కృతిక స్వర్ణ స్మృతుల వ్యాఖ్యాత. ఆయన ఆధునిక యుగంలో సనాతన ధర్మప్రచారం చేస్తున్న ప్రవక్త. ఆయన నిలువెత్తు జాతీయాదర్శం. ఆయన నిరాడంబరతకు నిదర్శనం. ఆయన కోరినవారి కోరికలు తీర్చి తనకేమీ కోరుకోని నిర్లిప్త చిన్మయ తేజం. గత కాలపు సౌరభాలకు, మన యుగపు మంచితనానికి రేపటి జాతి ఘనతకు సతార్కిక సేతువు నిర్మిస్తున్న అద్భుత స్రష్ట గురువుగారు. మంత్రవేత్త, తత్త్వ వేత్త, శాస్త్రవేత్త, సాహితీవేత్తల తమ సమ్మేళనమైన సాక్షాత్ శ్రీ దక్షిణామూర్తి స్వరూపులు సద్గురు శివానందమూర్తి .

ప్రపంచీకరణ క్రమమంతా ప్రచారాల పర్వమే! ఈ కాలంలో ఎదగదిలో శూన్యమే ఉన్నా అఖండంగా ఆత్మస్తుతిని చేసుకునే స్వాములున్నారు. ఆర్భాటాల పెడదారులు పట్టే జడధారులు లేకపోలేదు. అనేకానేక కారణాలతో భక్తులతో వీలైనంత ఖర్చుపెట్టించే విన్యాసాలు ఉన్నాయి. అయితే సద్గురు శివానందమూర్తి మహోదయుల సమక్షంలో ఇటువంటి ఆభాత ఆధ్యాత్మికతకు తావులేదు. ఆ మహనీయునికి ప్రచారాల పట్టింపులులేవు. సంస్థాగతమైన హడావిడిలేదు. ఎంతో మంది చేసే ఆధ్మాత్మిక దివ్యకార్యక్రమాల్ని గురువుగారు ఒక్కరే చేశారు. చేస్తున్నారు. చేస్తారు. ఆ మనీషి మహత్తును గురించి ఇదివరకు తెలియనివారికి తెలియజేసేందుకు 'దర్శనమ్' సాహసించింది. అందుకు ఆశీస్సులందించిన గురుదేవులకు వినమ్ర ప్రణామాలు సమర్పిస్తున్నాము.

ఒక శివుడు, ఒక వివేకానందుడు, ఒక రమణ మహర్షి... ఈ కోవలోకే చేరే పుణ్యమూర్తి సద్గురు శివానందమూర్తి. ఆ మహనీయునికి 'గురువందనమ్' జరుగుతున్న శుభసందర్భంలో ప్రచురిస్తున్న 'దర్శనమ్' ప్రత్యేక సంచిక 'సద్గురు దర్శన మార్గదర్శిని' గా ఉంటుందని ఆశిస్తున్నాం.



జగమెరిగన బ్రహ్మజ్ఞాని, సర్వసంగ పరిత్యాగి, ముద్దకట్టిన సత్వమూర్తి, త్రికాలవేది. సర్వజ్ఞుడు, మహామహిమాన్వితుడు, మహాయోగి... తన దివ్యత్వాన్ని తనలోనే దాచుకుని సామాన్యుడిగా మెలగుతూ, సాదాసీదాగా వ్యవహరిస్తూ, అందరినీ ప్రేమిస్తూ, తండ్రిలా, గురువులా, సాక్షాత్తూ శివుడిలా యావత్ లోకాన్ని అనుగ్రహించేవారు శివానంద గురుదేవులు.

మంత్రవేత్త, తత్త్వ వేత్త, శాస్త్రవేత్త, సాహితీవేత్తల సమ్మేళనమైన సాక్షాత్ శ్రీ దక్షిణామూర్తి స్వరూపులు సద్గురు శివానందమూర్తి. 'సద్గురు' శబ్దాన్ని సార్థకం చేసిన జ్ఞానమూర్తి, అచ్చమైన మానవతావాది.

కైలాసంలో ఉంటే శివుడు, నరుడికి జ్ఞానబోధ చేసే కృష్ణభగవానుడు, దిగంబరుడైన త్రైలింగస్వామి, కౌపీనం ధరిస్తే రమణ మహర్షి... ఎవరు ఎలాంటి వారైతే వారికి అలా కనబడుతూ ఏ రంగంలో నిష్ణాతులకు ఆ రంగంలోనే కొత్త ఎరుకను కలిగించి, గొప్ప పాఠాలు నేర్పుతూ... కోరిన వారికి కోరుకున్నది యోగ్యతను బట్టి ప్రసాదించే గురువు, ఆదర్శ పౌరుడు, ఆదర్శ గృహస్థు... సద్గురు కందుకూరి శివానందమూర్తి. ఈ సద్గురువు ఉనికే లోకానికి దీవెన.

బహుముఖీన వ్యక్తిత్వం, పారమెరుగని దివ్యత్వం ఊహకందని మూర్తిమత్వం ఈయన సొంతం. దేశ విదేశాల్లో లక్షలాది సాధకులకు, వేలాది శిష్యులకు, లక్షలాది భక్తులకు ప్రత్యక్ష దైవం.

ఈ మహానుభావునికి 'గురువందనమ్' సమర్పించే భాగ్యం కలగడం 'దర్శనమ్' పూర్వజన్మ సుకృతం. మార్చి 2 ఆదివారం సాయంత్రం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లోని లలితకళాతోరణంలో ఈ మహత్కార్యం జరుగనుంది. ఈ సందర్భంగా 'దర్శనమ్' అందిస్తున్న విశిష్ట వ్యాసాల సమాహారం మీకోసం.

# సనాతనధర్మ సారథి

అపారమైన దేశభక్తి, అవ్యాజమైన దైవభక్తి, నిలువెత్తు కరుణాంతరంగం, నిరాడంబరతకు నిజస్వరూపం, విజ్ఞానానికి ప్రతిబింబం- ఈ సుగుణాల దివ్యరూపమే సద్గురు కందుకూరి శివానందమూర్తి మహోదయులు. యావత్ జీవితాన్ని మానవ కళ్యాణానికే వినిమయం చేస్తున్న మహామనీషి, కదిలే శివుడు సద్గురుదేవుడు. సనాతన ధర్మ ప్రతిష్ఠ కోసం, ప్రతిభా సచ్ఛీలతలతో కూడిన సమాజ నిర్మాణం కొరకు నిరంతరం తపిస్తున్న మహాతపస్వి గురువుగారు.

తూర్పు కోస్తాంధ్ర తీరంలోని కొన్ని సుప్రసిద్ధ సంస్థానాల్లో ఒకటి ఉర్లాం. ఇది శ్రీకాకుళం జిల్లాలో ఉంది. ఈ సంస్థానం ప్రత్యేకతల్ని విద్వత్పారితోషికాల విషయంలో ఆ సంస్థానం పాటించిన తిరుగులేని కొలమానాల్ని గురించి తెలుసుకోవాలంటే

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2628**

* * *